కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
బుధవారం 02, ఆగస్టు 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

### వ్యవసాయంపై అధ్యయనానికి ఇజ్రాయిల్‌కు

# తెలంగాణ బృందం

### ఖమ్మం నుంచి డీఏఓ, రైతు బంధు సమితి కన్వీనర్

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

దేశ భూభాగంలో సగానికిపైగా ఎడారి ప్రాంతం కలిగి ఉండి, అననుకూల వాతావర ణంలో కూడా అధునాతన సాంకేతికతో సాగు చేస్తూ ప్రపంచంలోనే వ్యవసాయ రంగంలో ఆదర్శంగా నిలుస్తున్న ఏకైక దేశం ఇజ్రాయిల్. ఈ దేశంలో వ్యవసాయ పద్ధతులను అధ్యయనం చేసేందుకు గాను రైతులు, మిగతా 2లో..





### ప్రకృతి విపత్తుల నుంచి కాపాడటంలో

# ప్రభుత్వం విఫలం

- వరదలకు నష్టపోయిన వారికి పరిహారం ఇవ్వాలని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క నేతృత్వంలో గవర్నర్‌కు వినతి

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

సీఎల్పీ నాయకులు భట్టి విక్రమార్క నేతృత్వంలో రాష్ట్రంలో వరదలు, భారీ వర్షాలతో నష్టపోయిన పరిస్థితులను రాజ్ భవన్ లో గవర్నర్ తమిళ సై సౌందర్య రాజన్ కు వివరించిన టిపిసిసి బృందం ఈ సందర్భంగా వరద బాధితులకు నష్టపరిహారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ గవర్నర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ... రాష్ట్రంలో భారీ మిగతా 2లో..




### మాటివ్వడం.. మర్చిపోవడం కల్వకుంట్ల

# కుటుంబానికే సాధ్యం

- హామీలకే పరిమితం.. ఆచరణ శూన్యం
- రాష్ట్ర ప్రభుత్వం ముంపుకి గురైన ప్రాంతాలను విస్మరించింది
- రానున్న ఎన్నికల్లో ప్రజలు సరైన గుణపాఠం చెబుతారు
- కొత్తగూడెం పర్యటనలో పొంగులేటి శ్రీనివాస రెడ్డి





కొత్తగూడెం, కెరటం న్యూస్

మాట ఇవ్వడం... మర్చిపోవడం కల్వకుంట్ల కుటుంబానికే సాధ్యమని, తప్పుడు హామీలతో జనాన్ని మెప్పించడం తప్ప ఏ పని కార్యచరణ దాల్చలేదని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్, ఎన్నికల కమిటీ సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలంగాణ ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తగూడెం పర్యటనలో భాగంగా క్యాంపు కార్యాలయ ప్రారంభోత్సవంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. తొలుత ప్రచార కమిటీ కో ఛైర్మన్‌గా నియమితులైన తరువాత తొలిసారిగా కొత్తగూడెం నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా పాతబస్తీ సెంటర్ నుంచి కొత్త గూడెం క్లబ్ వరకు పొంగు లేటి అభిమానులు భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. జై కాంగ్రెస్ జై పొంగులేటి నినాదాలతో ఆ ప్రాంత మంతా హోరెత్తింది. ఈ సందర్భంగా కొత్త గూడెం క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ పార్టీల నుంచి సుమారు వందకు పైగా కుటుంబాలను కాంగ్రెస్ పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించారు. అదేవిధంగా చుంచు పల్లి మండలం విద్యానగర్‌లో ఏర్పాటు చేసిన పొంగు లేటి శీనన్న క్యాంపు కార్యాలయాన్ని భద్రాద్రి కొత్త గూడెం డీసీసీ అధ్యక్షులు, భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్యతో కలిసి ప్రారంభించారు. అనం తరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పొంగులేటి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మిగతా 2లో..

# ఛలో రాజ్‌భవన్ ముట్టడి ఉద్రిక్తం

### విద్యార్థులపై పోలీసులు దాడి, అక్రమ అరెస్టులు, నూతన జాతీయ విద్యావిధానం-2020 తక్షణమే రద్దు చేయాలి

- ఫెడరల్ వ్యవస్థలో గవర్నర్ల జోక్యాన్ని తగ్గించాలి
- విద్యారంగానికి ఇచ్చిన విభజన హామీలను కేంద్రం అమలు చేయాలి
- రాష్ట్ర విద్యార్థులకు పెండింగ్ ఫెలోషిప్స్ విడుదల చేయాలి
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి.నాగరాజు
- అక్రమ అరెస్టులు ఖండిస్తూ రేపు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపు

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలతో ఎలాంటి చర్చ జరపకుండా కరోనా సమయంలో పార్లమెంట్లో బిల్లు పెట్టి చర్చ లేకుండా ఆమోదింపజేసిన నూతన జాతీయ విద్యావిధానంతో ప్రభుత్వ విద్యరంగం సంక్షోభంలోకి పోయి కార్పొరేట్, ప్రైవేట్ రంగాన్ని విద్యరంగాలోకి తీసుకుని వచ్చే ఈ జాతీయ విద్యావిధానం-2020ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ భారత విద్యార్థి ఫెడరేషన (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా మిగతా 2లో..





## మాటివ్వడం.. మర్చిపోవడం కల్వకుంట్ల

# కుటుంబానికే సాధ్యం



(మొదటి పేజీ తరువాయి..)

ప్రభుత్వం ముంపుకి గురైన ప్రాంతాలను విస్మరించిందని, గడిచిన కొన్ని రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు రాష్ట్రం లోని అనేక ప్రాంతాలు ముంపుకి గురై వేలాది కుటుం బాలు రోడ్డున పడ్డాయని రాష్ట్ర ప్రభుత్వం వారి పట్ల నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. గోదావరి, కృష్ణ పరివాహక ప్రాంతాలలో వరద ఉధృతికి అనేక ప్రాంతాలు ముంపుకి గురయ్యాయన్నారు. తెలంగాణ ఏర్పడితే ముంపుకి గురయ్యే ప్రాంతాలన్నిటికి శాశ్వత పరిష్కారం దొరుకుతుందని ఎదురు చూసిన ప్రజలకు నిరాశ ఎదురయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత సంవత్సరం గోదావరి వరదల నేపథ్యంలో భద్రాచలంలో పర్యటించిన ముఖ్యమంత్రి గోదావరికి రెండు పక్కల ఉన్న కరకట్టలను ఎత్తును పెంచి వచ్చే ఏడాది కల్లా శాశ్వత పరిష్కారం చేపడతామని వెయ్యి కోట్లు ప్రకటించి సంవత్సరం దాటినప్పటికి ఆర్థికపరమైన జీవోలు గానీ ఎస్టిమేషన్లు గానీ టెండర్ల పిలుపులు గానీ ఎటువంటివి జరగలేదని చివరికి ఒక గంప మట్టి కూడా పోయలేదని ధ్వజమెత్తారు. నివాస యోగ్యమైన ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను ఖాళీ చేయించి పక్కా ఇల్లు ఇస్తామని మాట ఇచ్చి ఇంత వరకు ఒక ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు ఏ క్షణాన వరదలు వస్తాయో అని గుండె చేత పట్టుకొని బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాచల రామాలయం అభివృద్ధికి 100 కోట్లు, గోదావరి పరివాహక ప్రాంతాలు ముంపుకు గురవకుండా వెయ్యి కోట్లు, ఖమ్మంలో తీగల వంతెన కడతామని 220 కోట్లు ప్రకటించారే తప్ప ఒక్క రూపాయి నిధులను విడుదల చేసింది లేదన్నారు. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఖమ్మం పాలేరు మధ్యలో ఉన్న మున్నేరు మీద రిటర్నింగ్ వాల్స్ కోసం 150 కోట్లుతో నిర్మిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. [illegible]త రాష్ట్రం లో ఉన్న సమస్యలు తీర్చకుండా పక్క రాష్ట్రాలపై దృష్టి పెట్టడం ఏంటని ప్రశ్నించారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం చూపెడతామన్నారు. ఈ కార్యక్రమాల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జారె ఆదినారాయణ, బొర్రా రాజశేఖర్, మువ్వా విజయబాబు, తుళ్లూరి బ్రహ్మయ్య, బాణోతు విజయబాయి, యడవల్లి కృష్ణ, నాగ సీతారాములు, వూకంటి గోపాలరావు, ఆళ్ల మురళి, తూము చౌదరి, నాగేంద్ర త్రివేది, మల్లిఖార్జున్, కాంగ్రెస్ శ్రేణులు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఛలో రాజ్‌భవన్ ముట్టడి ఉద్రిక్తం

(మొదటి పేజీ తరువాయి..)

అమలు చేయడాన్ని నిరసిస్తూ 'తెలంగాణ రాజ్ భవన్' ముట్టడి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష్య, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి.నాగరాజు లు మాట్లడుతూ నూతన విద్యావిధానం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా తీసుకుని వచ్చే విద్యావిధానం ప్రాధమిక స్థాయిలో ఫౌండేషన్ కోర్సు పేరుతో అంగన్వాడీ వ్యవస్థ రద్దు చేసి విద్య రంగాని మరింత కార్పోరేట్ శక్తుల చేతిలోకి వెళ్తుందని అన్నారు.పాఠశాల విద్య మద్యలోనే చదువు మాని కుల వృతులు చేసుకోవడానికి వాళ్ళు యే పనినైనా చేసుకోని మళ్ళీ వచ్చి చదుకోవచ్చు అనే పేరుతో వృతివిద్యాకోర్సులను తీసుకోవచ్చు అనే క్లాజ్ మరింత డ్రౌఫట్స్ పెరగడానికి అవకాశం ఉందని తెలిపారు. యూనివర్శీటీలలో పరిశోధనలు చేయడానికి అవకాశం లేకుండా ప్రభుత్వ యూనివర్శీటీలుతోడు ఎనైనా ప్రైవేట్ యూనివర్శీటీలను ఎర్పాటు చేసుకోవచ్చుననే నిర్ణయం వల్లన మరింత ప్రైవేటీకరణ జరుగుతుంది అని అన్నారు. వీదేశీ యూనివర్శీటీలు తెవడం మూలంగా ఈ దేశ విద్య రంగం మరింత దిగజారి భారీ ఫీజులు పెరిగి, సామాజిక న్యాయం లేకుండా పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతారు. అలాగే తెలంగాణ రాష్ట్రానికి రాష్ట్ర విభజన సమయంలో కేంద్రం అనేక హామీలను ఇచ్చింది. ఈ రాష్ట్రానికి గిరిజన యూనివర్శీటీ,ఐఐఎం, ఐఐటీలు ఇవ్వలేదు.రాష్ట్రం విడిపోయి10 సంవత్సరాలు అవుతున్న విభజన హామీలను అమలు చేయలేదని తక్షణమే ఉన్నత విద్యాసంస్థలు అమలు చేయాలని అన్నారు. ఈ రాష్ట్ర విద్యార్థులకు గత 9 యేండ్లు నుంచి ఫెలోషిప్స్ లేవు. కేంద్రం కనీసం స్పందించి విడుదల చేయడం లేదు. తక్షణమే వాటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఆరెస్సెస్ ఎజెండాలో భాగంగా సిలబస్ లో మార్పులు చేసి బిజెపి చరిత్ర వక్రీకరిస్తుందని అన్నారు.తక్షణమే నూతన విద్యావిధానం వెనక్కి తీసుకుని ఈ దేశ విద్యారంగాని కాపాడాలని, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎన్ఇపి వ్యతిరేకంగా తీర్మానం ఈ రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేయాలని డిమాండ్ చేస్తున్నాము.ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష్య, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి.నాగరాజులతో సహా 61 మంది నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసి 03 పోలీసు స్టేషన్స్ లో నిర్బంధించారు. తెలంగాణ ప్రభుత్వం బిజెపి పై పోరాడుతుంది అంటునే ఎన్.ఇ.పి.కి వ్యతిరేకంగా పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకత్వాని అరెస్టులు చేయిస్తున్నారు. అక్రమ అరెస్టులు విద్యార్థులపై పోలీసులు దాడిని ఖండిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా రేపు ఆందోళన కార్యక్రమాలకు రాష్ట్ర కమిటీ పిలుపునిస్తుంది.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు ఎం.మమత, రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికోండ రవి, సంతోష్ రాథోడ్, కె.ప్రశాంత్,రాష్ట్ర సహాయ కార్యదర్శులు కె.అశోక్ రెడ్డి,బి.శంకర్, హైదరాబాద్,మేడ్చల్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లెనిన్, కార్తీక్, కె.వై.ప్రణయ్ ,రాష్ట్ర కమిటీ సభ్యులు రవినాయక్,రమ్య, రమేష్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల నాయకులు విద్యార్థి నేతలు పాల్గొన్నారు.



### ప్రకృతి విపత్తుల నుంచి కాపాడటంలో

# ప్రభుత్వం విఫలం

(మొదటి పేజీ తరువాయి..)

వర్షాల బీభత్సం వల్ల సృష్టించిన వరదలతో జరిగిన ప్రాణ నష్టం, పంట నష్టం, ఆస్తి నష్టం గురించి సమాచారం సేకరించి గవర్నర్ కి వివరించామన్నారు. ప్రకృతి వైపరీత్యాల జరిగిన విపత్తు నుంచి ప్రజలను కాపాడు కోవడానికి ముందు జాగ్రత్తలు తీసుకోవాల్సిన చర్యల్లో ప్రభుత్వం విఫలమైంది. భారీగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు అప్రమత్తం చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ యంత్రాంగాన్ని సమయాత్తం చేయకుండా సమీక్షలు నిర్వహించకుండా నిర్లిప్తంగా ఉన్నందునే ఇంత పెద్ద నష్టం జరిగిందని సూచించారు. తొమ్మిదిన్నర సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల వార్షిక మెయింటెన్సుకు నిధులు విడుదల చేయకుండా చేసిన నిర్లక్ష్య ఫలితంగానే వరదలు ముంచెత్తి ప్రజలు అల్లాడిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.

మున్నేరు, కెన్నెరసాని నదులపై నిర్మించిన చెక్ డ్యాములు ఇంజనీరింగ్ అధికారులతో శాస్త్రీయంగా డిజైన్ చేసి నిర్మాణం చేసి ఉంటే నష్టం జరిగి ఉండేది కాదన్నారు. ప్రజల అవసరాల కోసం కాకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ రాజకీయ అవసరాల కోసం అధికార యంత్రాంగాన్ని వాడటం వల్ల ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో సహాయక చర్యలు చేపట్టడంలో యంత్రాంగం వైఫల్యం చెందిందని అన్నారు. భద్రాచలం నుంచి ఆదిలాబాద్ వరకు ఏజెన్సీ గిరిజన గూడేలు, పరిసర ప్రాంతాలు గోదావరి వరదలతో నీట మునిగే ముప్పు పొంచి ఉందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు సీతక్క, పోదేం వీరయ్య, దుద్దిల్ల శ్రీధర్ బాబులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసి రెస్క్యూ టీమ్లను పంపించాలని కోరగా పెడచెవిన పెట్టిన సీఎం కేసీఆర్. మహారాష్ట్రకు ప్రత్యేక విమానాలు పంపించి అక్కడి నాయకులను ప్రగతిభవన్‌కు పిలిపించుకొని గులాబీ కండువాలు కప్పే దానిపై ఉన్న శ్రద్ధ వరద బాధితులను ఆదుకోవడంలో సీఎం కేసీఆర్ ప్రదర్శించలేదని విమర్శించారు.

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం కాంగ్రెస్ పార్టీ విజయం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరినప్పుడు సీఎం కేసీఆర్ వ్యక్తిగతంగా దుర్భషలాడుతూ నీతిమాలిన, పనికిమాలిన, ఆలోచన లేని నాయకులంటూ తప్పు పట్టిన కేసీఆర్ 2023-24లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. ఆ భయంతోనే కేసీఆర్ విలీన నిర్ణయం తీసుకున్నారని ఎద్దేవా చేశారు. ఆర్టీసీకి ఆస్తులు కూడా పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో కూడ పెట్టిన ఆర్టీసీ ఆస్తులను బిఆర్ఎస్ ప్రభుత్వం కొల్లగొట్టడానికి చూస్తే రోడ్లపైకి వస్తామని హెచ్చరించారు. ఆర్టీసీ ఆస్తులు రాష్ట్ర ప్రజల ఆస్తులనీ, 1978 సంవత్సరంలో ఇందిరా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన సమయంలో ఇంటికో దీపం- ఊరికో బస్సు నినాదంతో ఊరూరికి బస్సు వేయించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని స్పష్టం చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్స్ మహేష్ కుమార్ గౌడ్, అంజన్ కుమార్ యాదవ్, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, పిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి తదితరులు ఉన్నారు.

### వ్యవసాయంపై అధ్యయనానికి ఇజ్రాయిల్‌కు

# తెలంగాణ బృందం

(మొదటి పేజీ తరువాయి..)

వ్యవసాయా ధికారులు, రైతు బంధు సమితి కన్వీనర్లతో కూడిన 30మంది బృందాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపించడానికి ఏర్పాట్లు పూర్తిచేసింది. ఈ నెల 5నుండి 10వ తేదీ వరకూ ఈ బృందం ఇజ్రాయిల్ దేశంలో పర్యటించనున్నారు. తెలంగాణ ఉద్యాన వన శాఖ డైరెక్టర్ ఎం. హనుమంతరావు, వ్యవసాయ ప్రత్యేక డైరెక్టర్ హనుమంత కే జిందగీ నాయకత్వంలో వెళ్లనున్న ఈ బృందంతో రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, జిల్లా వ్యసాయాధికారి ఎం. విజయ నిర్మల కూడా ఉన్నారు. ఇజ్రాయిల్ దేశ పర్యటనకు తనను ఎంపిక చేసినందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ఎస్. నిరంజన్ రెడ్డి, రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు పల్లా రాజేశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని రైతుబంధు సమితి ఖమ్మం జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## మున్నేరుపై ఆర్‌సీసీ వాల్ నిర్మాణానికి
# కేబినెట్ ఆమోదం నేపథ్యంలో హర్షం
## సీఎం కేసీఆర్, మంత్రి పువ్వాడ చిత్రపటాలకు పాలాభిషేకం



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం మున్నేరు పరివాహక ప్రాంత ప్రజల కల ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాకారం చేస్తున్న సందర్భంగా సీఎం కేసీఆర్, మంత్రి పువ్వాడ చిత్రపటాలకు సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ గారు,డిసిసిబి చైర్మన్ కూరకుల నాగ భూషణం, పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, ఆర్జేసి కృష్ణ, మంత్రి పీఏ చిరుమామిళ్ల రవికిరణ్ చేశారు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనేక పార్టీలు ఏళ్ల తరబడి ఆయా ప్రాంత ప్రజల ను కేవలం తమ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి మాత్రమే వినియోగించుకున్నరు.నేడు ఖమ్మం ఎమ్మెల్యే, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కృషి ఫలితంగా బాధితుల చిరకాల కోరిక, కాంక్రీట్ వాల్ నిర్మించడం ద్వారా అందరికీ మేలు జరుగుతుందని సంకల్పించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కేబినెట్ లో ప్రతిపాదించగా సీఎం కేసీఆర్ నాయకత్వం లో కేబినెట్ ఆమోదం తెలిపింది అని స్పష్టం చేశారు.మున్నేరుకు రెండు వైపులా కాంక్రీట్ వాల్ నిర్మాణతో ఈ సమస్యను శాశ్వత ఫలితం ఉంటదని, కరకట్ట నిర్మాణ చేపడితే చాలా మంది ఇల్లు కోల్పోవాల్సి వస్తుందని ముఖ్యమంత్రి కేసీఅర్‌కి స్థానిక పరిస్థితులను ముఖ్యమంత్రి కేసీఅర్‌కి క్షుణ్ణంగా నివేదించిన దరిమిలా మంత్రి ఆలోచనతో సంతృప్తి చెందిన సిఎం కేసీఅర్ తక్షణమే రూ.150 కోట్లు మంజూరు చేయడం పట్ల యావత్ ఖమ్మం జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు మున్నేరు బాధితులు పెద్ద ఎత్తున పండగ చేసుకున్నారు. తమ కష్టలు తొలగించాలని మొన్న మంత్రి పువ్వాడ కు విజ్ఞప్తి చేసిన బాధితులు రెండు రోజులు గడవక ముందే ఈ సమస్యకు పరిష్కారం చూపడం పట్ల తమపై మంత్రి పువ్వాడ కు ఎంత ప్రేమ ఉందో స్పష్టత వచ్చేసింది.అందుకు కృతజ్ఞతగా బీఆర్ఎస్ నగర పార్టీ అధ్వర్యంలో మున్నేరు నది ఒడ్డున గల బతుకమ్మ ఘాట్ వద్ద ముఖ్యమంత్రి కేసీఅర్, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి నిర్వహించిన క్షీరాభిషేకం కార్యక్రమంలో మున్నేరు పరివాహక ప్రాంత ప్రజలు, ఖమ్మం నగర ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జై కేసీఅర్.. జై పువ్వాడ అంటు పెద్ద ఎత్తున నినాదాలతో మున్నేరు హోరెత్తేలా మారుమోగించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## మున్నేరు వరద బాధిత కుటుంబానికి రూ.2లక్షలు మంజూరు చేయాలి

- మున్నేరుపై కరకట్టను నిర్మించాలి
- వరద ప్రాంతాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి
- పీవైఎల్, పీఓడబ్ల్యు డిమాండ్

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

గతంలో వారం రోజులు పాటు కురిసిన భారీ వర్షాల కారణంగా ఖమ్మం మున్నేరు ప్రాంతంలోని కాలువ ఒడ్డు ప్రాంతం బొక్కల గడ్డ, మంచిగంటి నగర్, మోతీ నగర్, అగ్రహారం కాలనీ తదిత ప్రాంతాలు వరద ముంపుకు గురై వందలాది ఇల్లు నీట మునిగి కొన్ని ఇల్లులు కూలిపోగా అనేక ఇళ్లలోని వస్తువులు మున్నేటి ప్రవాహానికి కొట్టుకొని పోయాయి ఉన్న కొన్ని వస్తువులు పాడైపోయాయి, ఇండ్లలో బురద పేరుకుపోయింది చాలా దయనీయ పరిస్థితికి నెట్టివేసిన మున్నేరు వరదలు కట్టడి చేసేందుకు మున్నేరు వరద ఉదృతిని ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి మున్నేరుపై కరకట్టను నిర్మాణం చేయాలని మంగళవారం పి వై ఎల్, పి ఓ డబ్ల్యు ప్రతినిధి బృందం మున్నేరు వరదలా కారణంగా నీట మునిగిన ప్రాంతాలను పర్యటన వరద బాధితులను కలిసి మాట్లాడటం జరిగింది.

## ఆర్టీసీ ఉద్యోగుల జీవితాల్లో
# వెలుగులు నింపిన కేసీఆర్
### వైరా ఎమ్మెల్యే రాములు నాయక్

వనం నాగయ్య, కెరటం న్యూస్

కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో విధాలుగా అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది. ఈ క్రమంలో కేసీఆర్ గారి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ సమావేశమై ఎన్నో కీలక విషయాలు, నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులు ఎంతో కాలం ఎదురు చూస్తున్న వారి యొక్క ఉద్యోగ భద్రత విషయంలో కానీ ఉద్యోగ విరమణ తర్వాత రావలసినటువంటి బెనిఫిట్స్ విషయంలో కానీ ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ పడుతూ వస్తున్నాయి. ఈ క్రమంలో తెలంగాణ క్యాబినెట్ తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఉద్యోగులందరని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ సంబంధించిన కీలక నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వైరా నియోజకవర్గ కేంద్రంలోని వైరా ఆర్టీసీ కాంప్లెక్స్ నందు తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులుతో కలసి ప్రియతమా వైరా శాసనసభ్యులు గౌరవ శ్రీ రౌడీ రాములు నాయక్ గారు ముఖ్య అతిథిగా హాజరై సీఎం కేసీఆర్ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ కెసిఆర్ గారి నాయకత్వంలో అన్ని రంగాలకి అన్ని రకాల ప్రభుత్వ ఉద్యోగులందరికీ అండగా నిలుస్తుందని ఈరోజు కేసీఆర్ గారు ఆర్టీసీ ఉద్యోగుల విషయంలో తీసుకున్న నిర్ణయం వారి జీవితాల్లో వెలుగులు నింపుతుందని కొనియాడారు ఈ కార్యక్రమంలో వారితోపాటు మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు, జిల్లా దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జునరావ్, జిల్లా నాయకులు లయన్ డాక్టర్ కాపా మురలీకృష్ణ, కౌన్సిలర్స్ , వనమా విశ్వేశ్వరరావు ,డాక్టర్ కోటయ్య ,పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ మోటపోతుల సురేష్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు షేక్ బీబా సాహెబ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు బానోతు సక్కుబాయి, పట్టణ నాయకులు ఎదునూరి శ్రీనివాసరావు, మరికంటి శివ,మండల యువజన అధ్యక్షులు జవ్వాజి నాగరాజు, ఏడో వార్డు ఇంచార్జ్ చాపల సురేష్ ఎనిమిదో వార్డ్ ఇంచార్జ్ నందిగామ మనోహర్ , రెబ్బవరం సర్పంచ్ సాదం రామారావు, యువజన నాయకులు చల్లా సతీష్,పట్టణ నాయకులు దాసరి శ్రీను లక్ష్మణ్ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.





## మభ్యపెట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
# దొందూ దొందే..
### సీపీఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు

చింతకాని, కెరటం న్యూస్

చింతకాని మండలపరిధిలోని నేరడ గ్రామంలో సీపీఐ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ పేద ప్రజల ఆశాజ్యోతి కామ్రేడ్ దూసరి స్వామిగౌడ్ 21వవర్ధంతి సందర్భంగా ఆయన స్తూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఐ జాతీ య సమితి సభ్యులు భాగం హేమంతరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రకాల పథకాల పేరుతో ప్రజల్ని మభ్యపెడుతూ ప్రజలకు చేతిలో వైకుంఠం చూపిస్తూ గారడీ మాటలతో తప్ప ఆచరణలో ముందుకు పోవటం లేదని తీవ్రంగా ఖండించారు ఎక్కడో హైదరాబాదులో పుట్టిన దూసరి స్వామిగౌడ్ అక్కడి నుంచి ఒక్కడిగా వచ్చి గ్రామంలో పేద ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తూ గ్రామ సర్పంచ్ ఎన్నికైన గ్రామంలో పేద ప్రజలకు బంచర భూములు పంపిణీతో పాటు గ్రామంలో పేద విద్యార్థులు చదువుకోవడానికి పాఠశాల నిర్మాణం చేశారు ఆయన అన్నారు ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ సిపిఐజిల్లాకార్యవర్గసభ్యులు జమ్మల జితేందరరెడ్డి సిపిఐ జిల్లాసమితి దూసరి శ్రీరాములు సిపిఐ మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జునరావు వ్యవసాయకార్మికసంఘం అధ్యక్షులు పగిళ్ళపల్లి యేసు దూసరి నేతాజీ మండలసహాయకార్యదర్శి దూసరి గోపాలరావు పెరిక ప్రభాకర్ జి వెంకన్న గోగులఆది మట్టారవి కటిరాల మహేష్ పాల్గొన్నారు.

## మున్నేరు వరద లకు గురైన ముంపు బాధితులకు

# నష్టపరిహారాన్ని అందించాలి

## సీపీఎం ఖమ్మం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు




**ఖమ్మం, కెరటం న్యూస్**

మున్నేరు వరదలకు గురైన ముంపు బాధితులకు వెంటనే నష్టపరిహారాన్ని అందించాలి అని సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు అన్నారు ఈరోజు సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో 29, 30, 34 డివిజన్ ప్రాంతాలలో ప్రకాష్ నగర్ ,ఎఫ్ సి ఐ గౌడ ను, ఎస్సీ కాలనీ, సుందరయ్య నగర్, పంపింగ్వేల్ రోడ్డు, పెద్దమ్మ తల్లి గుడి రోడ్డు ముంపునకు గురైన కుటుంబాలను కలిసి పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు మాట్లాడుతూ రెండు మూడు రోజుల కింద వచ్చిన వర్షాలకు ఈ ప్రాంతాలన్నిటిలో ఇండల్లోకి నీరు చేరి సామాన్లు బియ్యం ఇతర సామాగ్రి అన్ని నీళ్లల్లో మునిగి ఖరాబు అయినాయి. అంతేకాకుండా ఇంటి చుట్టుపక్కల ఉన్న ప్రహరీ గోడలు కూడా కూలిపోయినాయి కొందరి ఇళ్లల్లో బట్టలు కూడా ఆగం అయిపోయినాయి. వర్షాలకు వచ్చిన వరద ముంపు దాని కారణంగా వరద లో వచ్చినటువంటి చెత్తాచెదారం మరియు బురద మొత్తం ఎక్కడికక్కడే రోడ్ల వెంబడి ఇంటి ముందల అంతే ఉన్నాయి మున్సిపల్ అధికారులు గానీ మెడికల్ అధికారులు గానీ డివిజన్లో పర్యటించలేదు ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు మెడికల్ అధికారులు పర్యటించి సర్వే చేసి వారికి నష్టపరిహారాన్ని అందించాలని ఆయన కోరారు అంతేకాకుండా సైడు కాలువలలో బ్లీచింగ్ బురద వచ్చిన కాడ ఇండ్లలో కూడా బ్లీచింగ్ వేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని వరద వచ్చిన ముంపు ప్రాంతాలలో దోమలు కూడా విపరీతంగా పెరిగాయి దోమల నివారణ కొరకు దోమల పొగ మిషన్ కూడా తిప్పాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శివర్గ సభ్యులు షేక్ సైదులు, షేక్ హిమాం, సారంగి పాపారావు, పున్నయ్య చౌదరి, హెచ్ పేరయ్య, నల్ల మాస వీరస్వామి, కుర్రి రవి, మాగి లక్ష్మయ్య, నూకల నాగేశ్వరరావు, హెచ్ బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.




## ఈ నెల 9న మహేష్ బాబు జన్మదినోత్సవం సందర్భంగా

# వారోత్సవాలు..

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలో మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సూపర్ స్టార్ కృష్ణ మహేష్ సేన ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు తోట రంగారావు నాయకత్వంలో కృష్ణా మహేష్ సేన అధ్యక్షులు అప్పని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈనెల 9న సూపర్ స్టార్ మహేష్ బాబు జన్మదినోత్సవం వేడుకల్లో భాగంగా నేటి నుండి వారోత్సవాల కార్యక్రమాలు ప్రతి మండలంలో జరుగుతాయని తెలిపారు. ఇందులో భాగంగా ఐదవ తారీఖున బుర్రిపాలెంలో కీర్తిశేషులు హీరో కృష్ణ విగ్రహం ఆవిష్కరణ జరుగుతుందని కావున అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర అధ్యక్షులు మునగాల బాలు, ఖమ్మం నగర గౌరాధ్యక్షులు నాగార్జునపు బ్రహ్మం, జిల్లా కరస్పాండెంట్ ఎన్.వెంకన్న, చింతకాని మండలం ప్రెసిడెంట్ సట్టు సత్యనారాయణ, ఖమ్మం రూరల్ మండలం అధ్యక్షుడు పెరుమాళ్లపల్లి వీరబాబు, ఊటుకూరి వెంకటేశ్వరరావు, నగర ఆర్గనైజర్ కందుకూరి అశోక్, నగర కన్వీనర్ పులిపాటి సంపత్, ఉపాధ్యక్షులు బుర్రి మోహన్రావు, నగర సహాయ కార్యదర్శి నల్లబల్లి గౌతం, నేలకొండపల్లి మండలం అధ్యక్షులు మర్రి శివ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు

- **బీఆర్ఎస్ కండువా కప్పి ఆహ్వానించిన సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య**

**సత్తుపల్లి, కెరటం న్యూస్:** పెనుబల్లి మండలం, రామచంద్రరావు బంజరు గ్రామానికి 10 కుటుంబాలు కాంగ్రెస్ నుండి బి.ఆర్.యస్ పార్టీలో చేరగా వారికి సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య గారు బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోని ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై సండ్ర వెంకట వీరయ్య గారితో అభివృద్ధి సాధ్యమని వారు గ్రహించి సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య గారి సమక్షంలో పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు, ఎంపీపీ లక్కినేని అలేఖ్య వినీల్, దేవాలయ చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, కనగాల సురేష్, మందడపు అశోక్, చెక్కిలాల లక్ష్మణరావు, వంగ నిరంజన్ గౌడ్, భూక్యా ప్రసాద్, కోట ప్రభాకర్, కోట ప్రసాద్, మరీదు చంద్రశేఖర్, గ్రామ శాఖ అధ్యక్షులు మరకలా చంటి, యలమర్తి శ్రీనివాసరావు, యలమర్తి రాంబాబు, కోమటి వెంకటేశ్వరరావు, తడికమళ్ళ జయరావు, మారకాల వెంకటేశ్వరరావు, పరిగడపు రాములు, మార కాల రాంబాబు, సింగిసలా కృష్ణ, కొలికపోగు వెంకటేశ్వరరావు, వెంకటేశ్వరరావు తదితరులున్నారు.



## ఢిల్లీ ఉద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న అధికారాలను తగ్గిస్తూ ప్రవేశపెట్టిన

# బిల్లును ఉపసంహరించాలి: బీఆర్ఎస్, ఆప్

- **బిల్లును వెనక్కి తీసుకోవాలంటూ పార్లమెంటు ఆవరణలో నిరసనకు దిగిన బీఆర్ఎస్,ఆప్ ఎంపీలు**
- **మణిపూర్ అంశంపై ప్రధాని సభకు వచ్చి బదులివ్వాలంటూ నినాదాలిచ్చిన ఎంపీలు**
- **ఆందోళనలో అగ్రభాగాన నిలిచిన ఎంపీలు రవిచంద్ర, సంతోష్ కుమార్, లింగయ్య యాదవ్,రంజిత్ రెడ్డి, వెంకటేష్, ప్రభాకర్ రెడ్డి**

**న్యూ ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్**

ఢిల్లీ ఉద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న అధికారాలను తగ్గిస్తూ ప్రవేశపెట్టిన బిల్లును వెంటనే ఉపసంహరించాలని బీఆర్ఎస్,ఆప్ ఎంపీలు డిమాండ్ చేశారు. ఉద్యోగుల బది లీలు, పదోన్నతులపై కేజ్రీవాల్ ప్రభుత్వానికి ఉండే అధికారాలలో కోతపెడుతూ ప్రవేశపెట్టిన బిల్లును వెనక్కి తీసుకోవాలంటూ బీఆర్ఎస్, ఆప్ ఎంపీలు పార్లమెంటు ఆవరణలో మంగళ వారం నిరసనకు దిగారు. ఈ ఆందోళనలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన సహచర ఎంపీలు జోగినపల్లి సంతోష్ కుమార్, కే.ఆర్.సురేష్ రెడ్డి, బడుగుల లింగయ్య యాదవ్, రంజిత్ రెడ్డి, బోర్లకుంట వెంకటేష్ నేతకాని, కొత్త ప్రభాకర్ రెడ్డిలతో కలిసి అగ్రభాగాన నిలిచారు. ఢిల్లీ ఉద్యోగుల బదిలీలు, పదోన్నతులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి ఉండే అధికారాలను తగ్గిస్తూ తెస్తున్న నల్ల చట్టాన్ని ఉపసంహరించాలంటూ ఎంపీలు కేంద్ర ప్రభుత్వాన్ని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. ఇలాంటి చట్టాలను తెస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నదని బీఆర్ఎస్, ఆప్ ఎంపీలు మండిపడ్డారు. మణిపూర్ రాష్ట్రంలో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితులను చక్కదిద్దేందుకు, శాంతి స్థాపనకు తీసుకున్న, చేపట్టనున్న చర్యల గురించి ప్రధాని నరేంద్రమోడీ సభకు వచ్చి బదులివ్వాలంటూ నినాదాలు చేశారు. ఈ ఆందోళనలో ఆప్ ఎంపీలు రాఘవ్ చద్దా, సంజయ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## భాగం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# ఎల్ఈడీ లైట్లు పంపిణీ

**బోనకల్, కెరటం న్యూస్:** గోవిందపురం ఏ గ్రామానికి చెందిన భాగం రాకేష్ భాగం సేవా ఫౌండేషన్ ద్వారా గోవిందపురం ఎల్ ముస్లిం సోదరులకు పీర్ల సావిడిలో మరియు మసీదులో సుమారు రూ. 15 వేల రూపాయల విలువచేసే ఎల్ఈడి లైట్లు శనివారం అందజేశారు. ఎల్ఈడీ లైట్ల ను రాకేష్ తండ్రిగారైన భాగం రాధాకృష్ణమూర్తి చేతుల మీదుగా అందజేశారు. దీంతోపాటు గోవిందపురం గ్రామంలో మసీదుకు అవసరమైన సిమెంట్ కట్టలు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో రంజాన్ షేక్ సైదులు షేక్ జానిమియా తదితరులకు ఎల్ఈడి లైట్లు అందజేశారు. ఈ సందర్భంగా భాగం సేవా పౌండేషన్ చేసిన సహాయానికి గోవిందపురం ఎల్ గ్రామస్తులు, ముస్లిం సోదరులు కృతజ్ఞతలు తెలిపి తమ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాగం పాపారావు భాగం నాగేశ్వరరావు, షేక్ ఫకీర్ సాహెబ్, శ్రీనివాసరావు, వడ్డీ బోయిన ఉపేందర్, పొట్ట పెంజర గోపి, కావూరి వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్‌వి పిట్టల దొర కథలు

## తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో–ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఇల్లందు, కెరటం న్యూస్ ప్రతినిధి

వరదలతో ప్రజలు రోడ్లమీద ఉంటే, పక్క రాష్ట్రంలో కేసీఆర్ రాజకీయం చేస్తున్నాడని, తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు పిట్టలదొరల కథలు చెబుతున్నాడని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇల్లందు జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య క్యాంపు కార్యాలయం నందు కాంగ్రెస్ పార్టీలో చేరికల సభలో తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పది రోజుల క్రితం కురిసిన వర్షానికి రాష్ట్రంలోని ప్రజలు రోడ్డు మీద పడి ఉంటే కేసీఆర్ పక్క రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ మీటింగ్‌లు పెడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని గాలికి వదిలేసాడన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని, దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని, లక్ష రుణ మాఫీ చేస్తానని తుపాకి రాముని మాటలు చెప్పి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాడని విమర్శించారు. ఆనాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని 25 ఎంపీ స్థానాలు ఓడిపోతామని తెలిసి తెలంగాణ ప్రజల మనోభావాల కోసం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. ఈ తెలంగాణ రాష్ట్రం నేడు కుటుంబ పాలనతో దివాలా తీసే స్థితికి వచ్చిందన్నారు. రాములోరి కల్యాణానికి భద్రాచలం వచ్చిన కేసీఆర్ ఆ సీతారాముల సాక్షిగా భద్రాచలం అభివృద్ధికి 100 కోట్లు ఇస్తానని చెప్పి దేవుని సైతం మోసం చేశాడని ఎద్దేవా చేశారు. గత సంవత్సరం వచ్చిన వరదలకు హైదరాబాద్ ప్రగతి భవన్ నుండి బస్సు యాత్రలో మంది మార్బలాన్ని వేసుకొని వచ్చి భద్రాచలాన్ని పరిశీలించి గోదావరి నదికి ఇరువైపులా కరకట్టను ఏర్పాటు చేస్తామని చెప్పి ముంపు ప్రాంతంలో ఉన్న ప్రజలకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు, వరదల్లో నష్టపోయిన వారికి ఆర్థికంగా నష్టపోయిన ప్రజలకు సహాయం చేస్తానని చెప్పి మోసం చేశాడని విమర్శించారు. 27 రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మె చేస్తుంటే పట్టించుకునే నాధుడు లేడన్నారు. రెండు సంవత్సరాల క్రితం ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తే వారిని పోలీసులతో అధికారులతో వేధింపుల గురిచేసి నేడు ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తిస్తున్నామని చెప్పడం మూడు నెలల్లో జరిగే ఎన్నికల్లో భాగమేనన్నారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తించడం సంతోషకరమైన విషయం అని ఎన్నికల వంతు వరకు ఈ తంతును నడుపుతూ తర్వాత ఆర్టీసీ కార్మికులను మోసం చేసే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ వస్తేనే రామరాజ్యం వస్తుందన్నారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ రుణం తీర్చాలని ప్రజలను కోరారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత వచ్చిన రాష్ట్రంలో ఎమ్మెల్యే, ఎంపీలు కబ్జా చేసిన భూములను ప్రజలకు పంచుతామన్నారు. ఇల్లందు టికెట్ ఎవరికీ ఇచ్చిన కొత్త పాత కార్యకర్తలు అందరూ కలిసి మెలిసి ఇల్లందు కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఇల్లందు నియోజకవర్గంలో 30 వేల నుండి 40 వేల వరకు కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ వస్తుందన్నారు.

### దమ్మున్న నాయకుడు శీనన్న: పోదెం వీరయ్య (భద్రాచలం ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం డీసీసీ అధ్యక్షుడు

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో దమ్మున్న నాయకుడు శీనన్న అని భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య అన్నారు. పొంగులేటి శ్రీనివాస రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి రావడం ఆనందదాయకమని ఆయన రాష్ట్రంలో ఎంతో జనాదరణ కలిగిన వ్యక్తి అని కొనియాడారు. అందరం కలిసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి తల్లి సోనియాగాంధీకి కానుక ఇవ్వాలన్నారు. ఇల్లందులో ఉన్న కొత్త పాత క్యాడర్ అంత కలిసి ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించినందుకు కృషి చేయాలి అన్నారు. తమ కుటుంబం కాంగ్రెస్ పార్టీలోనే పుట్టిందని పార్టీ మారే ప్రసక్తే లేదని పార్టీ కోసమే చివరి వరకు పనిచేస్తానని అన్నారు. కుటుంబ పాలనతో భూములు, ప్రాజెక్టులలో కమిషన్లతో కేసీఆర్ కుటుంబం తెలంగాణను దోచుకుంటున్నారన్నారు.





పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రచార కమిటీ కో–చైర్మన్‌గా ఎన్నికైన తర్వాత ఇల్లం దు రావడంతో బొజ్జాయిగూడెం సమ్మక్క సారక్క గద్దెల నుండి భారీ బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు. ఆమ్ బజార్ మీదుగా జడ్పీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనం తరం జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య తో కలిసి పొంగులేటి, పోదెం వీరయ్య కాంగ్రెస్ క్యాంపు కార్యాలయం ప్రారంభిం చారు. అనంతరం పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పోదెం వీర య్య సమక్షంలో టేకులపల్లి, ఇల్లందు, బయ్యారం మండలాలకు చెందిన 24 మంది సర్పంచులు, 15 మంది ఎంపీటీసీలు, ఆరుగురు ఉప సర్పంచులు, పదిమంది వార్డు మెంబర్లు, ఒక కౌన్సిలర్, మాజీ కౌన్సిలర్ ,మాజీ సర్పంచు లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో తుళ్లూరి బ్రహ్మయ్య, చీమల వెంకటేశ్వ ర్లు, దల్ సింగ్ నాయక్, రామచంద్రనాయక్ భానోత్ విజయ భాయి, విజయలక్ష్మి, నాగ సీతారాములు, లింగాల జగన్నాథం, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## 'ఇల్లందు'లో కాంగ్రెస్‌లో భారీ చేరికలు

- **ముఖ్య అతిధులుగా పాల్గొన్న భద్రాద్రి కొత్తగూడెం డీసీసీ అధ్యక్షులు పోదెం వీరయ్య, టీపీసీసీ ప్రచార కమిటీ కో-ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్: ఇల్లందు నియోజకవర్గంలో వివిధ పార్టీల నుండి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికల కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిధులుగా పాల్గొని పార్టీ కండువా కప్పి సాధరంగా పార్టీలోనికి అహ్వానించిన పోదెం వీరయ్య, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంధర్భంగా జరిగిన సభలో పాల్గొన్న ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు బానోత్ విజయ లక్ష్మి ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు,మహిళ కాంగ్రెస్, ఐఎన్టియూసి,యూత్ కాంగ్రెస్ పాల్గొన్నారు.





## 9న హీరో మహేష్ జన్మదిన వేడుకలు

ఖమ్మం టౌన్, ఆగస్టు01, కెరటం న్యూస్

ఈనెల 9న సూపర్ స్టార్ కృష్ణ మహేష్ సేన ఆధ్వర్యంలో హీరో మహేష్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని వారం రోజులపాటు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని సూపర్ స్టార్ కృష్ణ మహేష్ సేన జిల్లా గౌరవాధ్యక్షులు తోట రంగారావు అన్నారు. మంగళవారం ఖమ్మం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తోట రంగారావు మాట్లాడుతూ.. గత 40 సం.లుగా సూపర్ స్టార్ కృష్ణ మహేష్ సేన ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామన్నారు. అందులో భాగంగానే ఆగస్టు 9న హీరో మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా నేటి నుండి వారం రోజులపాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఆగస్టు 5న బుర్రిపాలెంలో జరుగు సూపర్ స్టార్ కృష్ణ కాంస్య విగ్రహ ఏర్పాటు కార్యక్రమానికి తమతో పాటు జిల్లా నుండి అభిమానులు పాల్గొనాలని కోరారు. ఆగస్టు 8న ఖమ్మం వర్తక సంఘ భవనంలో పేద మహిళలకు చీరల పంపిణీ, మొక్కలు నాటడం, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఆగస్టు 9న మహేష్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కటింగ్ తో పాటు రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మహేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని అభిమానులకు ఉచిత ప్రమాద భీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో ఖమ్మం నగర అధ్యక్షులు మునగాల బాలు, గౌరవ అధ్యక్షుడు నాగార్జునపు బ్రహ్మం, ఎన్ వెంకన్న, సట్టు సత్యనారాయణ, పెరుమాళ్ళపల్లి వీరబాబు, ఊటుకూరి వెంకటేశ్వరావు, కందుకూరి అశోక్, పులిపాటి సంపత్, బుర్రి మోహన్ రావు, నల్లబల్లి గౌతమ్, మర్రి శివ తదితరులు పాల్గొన్నారు.

### పల్లె ప్రజలకు అండగా నిలుస్తున్న

## డా.బండి పార్ధసారధి రెడ్డి

సత్తుపల్లి, కెరటం న్యూస్:

సత్తుపల్లి మండలం రుద్రాక్షపల్లి గ్రామంలో ఖమ్మం రాజ్యసభ సభ్యులు హెటేరో సీఎండీ డా. బండి పార్ధసారధి రెడ్డి సౌజన్యంతో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఏడు అంగనవాడి సెంటర్లకు, విద్యార్థులు కావాల్సిన పరికరాలు మరియు పశువైద్యశాలలోని ఫ్రిజ్ అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ దాసరి శ్రీధర్ రెడ్డి గారు మరియు బీఆర్ఎస్ జోనల్ కమిటీ రైతు సమన్వయ అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి గారు,గ్రామ సర్పంచ్ చిలకమ్మ గారు, ఎంపిపి దొడ్డ హైమవతి శంకర రావు, శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, విద్య కమిటీ చైర్మన్ అలీ గారు,నాయకులు బద్రి, నడ్డి శ్రీను గారు,దామోదర్ గారు, గోగులమూడి బాలాజీ రెడ్డి, కొండపల్లి రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

